నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 20 2025
suryachitramagazine@gmail.com

మొన్నటిదాకా ఉప్పూ.. నిప్పు

గద్దర్? అవార్డుల ప్రదానోత్సవంతో కొత్త కథ

సినీ ఇండస్ట్రీలో సంబురం





# సీఎం భరోసా

# టాలీవుడ్‌కు అభయమేనా?

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 20 2025


## మొన్నటిదాకా ఉప్పు.. నిప్పు
## గద్దర్? అవార్డుల ప్రదానోత్సవంతో కొత్త కథ
## సినీ ఇండస్ట్రీలో సంబురం

మొన్నటిదాకా ప్రభుత్వానికి, సినీ ఇండస్ట్రీకి మధ్య దూరం కనిపించింది. హైడ్రా ప్రారంభంలో సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్? కన్వేన్షన్?కూల్చివేతతో సీఎం రేవంత్?కు ఇండస్ట్రీపై కొంత ఆగ్రహం ఉందనే ప్రచారం మొదలైంది. ఆ తర్వాత సంధ్య థియేటర్?ఘటనలో ఇప్పుడు ఇండస్ట్రీలో అగ్ర నటుడుగా ఉన్న అల్లు అర్జున్?ను జైలుకు పంపడంతో.. ఈ రెండింటి మధ్య వైరం స్పష్టమైంది. పలు సందర్భాల్లో సీఎం కూడా కొన్ని అంశాలను ప్రస్తావిస్తూ.. ఇండస్ట్రీపై ఫైర్? అయినట్టే కనిపించారు. ఇదే సమయంలో డ్రగ్స్? నివారణకు అండగా ఉండాలంటూ సీఎం చేసిన అభ్యర్థనను ఇండస్ట్రీ పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వానికి ఆగ్రహం మరింత పెరిగినట్లుగా మారింది. ఆ తర్వాత పరిణామాల్లో సీఎం రేవంత్? రెడ్డి కారణంగా నష్టపోయిన నాగార్జున.. సీఎంతో కలిసి మాట్లాడారు. దాంతో సయోధ్య కుదిరినట్లుగా అనిపించింది.

తాజాగా గద్దర్? అవార్డుల ప్రదానోత్సవంలో అల్లు అర్జున్?కు సీఎం చేతుల మీదుగా అవార్డు ఇచ్చారు. అంతేకాదు.. అల్లు అర్జున్? కూడా తాను మాట్లాడుతున్నంత సమయం మొత్తం సీఎంకు గౌరవం ఇవ్వడమే కాకుండా.. సినిమా డైలాగ్? చెప్పే విషయంలోనూ సీఎం పర్మిషన్? తీసుకున్నారు. ఈ పరిణామాలన్నీ ఇండస్ట్రీకి కొంత ఆశలు కల్పించాయి. కానీ, ఆ తర్వాత సీఎం మాట్లాడుతూ ఇండస్ట్రీ మొత్తానికి అభయం ఇచ్చారు. దీంతో ఇప్పుడు సినిమా రంగం కొంత సంబురంలో పడింది.

**మీకు అండగా నేనుంటా**

హైదరాబాద్ హైటెక్స్‌లో "తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2024" ప్రదానోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తి



3వ పేజీలో...

# సీఎం భరోసా
# టాలీవుడ్‌కు అభయమేనా?

# మీకు అండగా నేనుంటా

హైదరాబాద్ హైటెక్స్‌లో "తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2024" ప్రదానోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. చేసుకుంటున్న 2047 నాటికి దేశం ఆర్థికంగా బలోపేతం కావాలంటే సినిమా రంగం కూడా రాణించాలి. 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, వచ్చే 10 ఏళ్ల నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మారాలంటే టాలీవుడ్ కూడా అభివృద్ధి సాధించాలి. సినిమా రంగం అభివృద్ధి సాధించడానికి పరిశ్రమకు ఏం కావాలో చెప్పాలని, ఏ హోదాలో ఉన్నా అండగా నిలబడుతా అనిసీఎం రేవంత్ రెడ్డి చిత్ర సీమకు హామీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు అన్ని రకాల ప్రోత్సాహకాలను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉందని, తెలంగాణకు ఎవరైనా రావొచ్చు.

చేసుకుంటున్న 2047 నాటికి దేశం ఆర్థికంగా బలోపేతం కావాలంటే సినిమా రంగం కూడా రాణించాలి. 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, వచ్చే 10 ఏళ్ల నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మారాలంటే టాలీవుడ్ కూడా అభివృద్ధి సాధించాలి. సినిమా రంగం అభివృద్ధి సాధించడానికి పరిశ్రమకు ఏం కావాలో చెప్పాలని, ఏ హోదాలో ఉన్నా అండగా నిలబడుతా అనిసీఎం రేవంత్ రెడ్డి చిత్ర సీమకు హామీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు అన్ని రకాల ప్రోత్సాహకాలను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉందని, తెలంగాణకు ఎవరైనా రావొచ్చు. ఎవరైనా బిజినెస్ చేసుకోవచ్చు. 500 ఫార్చ్యూన్ కంపెనీల్లో 85 కంపెనీలు ఇక్కడ ఉన్నాయని పేర్కొన్నారు. సినీ పరిశ్రమపై

2వపేజీ తరువాయి...

తెలంగాణ ప్రభుత్వం గుర్రుగా ఉందని పుష్ప 2 తరువాత టాక్ నడిచింది. నంది అవార్డుల స్థానంలో తెలంగాణ ప్రభుత్వం గద్దర్ సినీ అవార్డులు ప్రకటించడంతో ఇండస్ట్రీకి కొంత ఉపశమనం లభించింది. గత పదేళ్ల సినిమాలకు గద్దర్ సినీ అవార్డులు అందజేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ లో నెలకొన్న భయాలు, సందేహాలను పటాపంచలు చేశాయి. హైదరాబాద్ నగరాన్ని హాలీవుడ్, బాలీవుడ్ సినిమా పరిశ్రమకు అడ్డాగా మార్చడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ రాణించడానికి నిర్దేశిత లక్ష్యాలతో ఒక చాప్టర్ ఉండాలన్నారు. అందుకు సినీ ప్రముఖులు అవసరమైన ప్రణాళికను తయారు చేయాలని సూచించారు.

## మేం గౌరవిస్తాం

కొన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు కఠినంగా కనిపిస్తాయని, కానీ తెలంగాన ప్రభుత్వం సినిమా రంగాన్ని అభిమానంగా చూస్తుందని గుర్తుంచుకోవాలంటూ సీఎం స్వీట్? వార్నింగ్? కూడా ఇచ్చినట్లైంది. ఇప్పుడే కాదు గతంలోనూ మా ప్రభుత్వాలు సినిమా రంగాన్ని గౌరవించాయని, గద్దర్ స్ఫూర్తిని మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ భాగస్వామ్యం కావాలని, అందరం కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలంటూ చెప్పిన సీఎం.. తెలంగాణ అభివృద్ధిలో భాగం పంచుకునేందుకు సినీ పరిశ్రమ తోడుగా నిలవాలని, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలంటూ కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే కూడా తాను ఉన్నానని, తమకు సినిమా ఇండస్ట్రీ గౌరవం అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వాళ్లు కూడా గౌరవంతో ఉండాలని, ప్రభుత్వం ఏదైనా చెప్తే చేయాలంటూ సూచించారు.

## ఒక్క చాన్స్?..!

సీఎం రేవంత్? రెడ్డి ఇప్పుడు ఇండస్ట్రీకి ఒక అవకాశం ఇచ్చారంటూ కొత్త చర్చ మొదలైంది. గతంలో డ్రగ్స్? నివారణ విషయంలో సినిమా ప్రదర్శనకు ముందు రెండు నిమిషాల నిడివి ఉన్న వీడియోను ప్రదర్శించాలని కోరినా.. ఎవరూ స్పందించలేదు. కానీ, ఇప్పుడు దీనిపై నిర్ణయం తీసుకునేందుకు చిత్ర పరిశ్రమ పెద్దలు చర్చించుకుంటున్నారు. అదే విధంగా ప్రభుత్వానికి సాయంగా ఉండే పనులు కూడా చేసేందుకు సిద్ధమవుతున్నారు.






నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 20 2025





# ఈ వారం ఓటీటీల్లో ఏకంగా 22 సినిమాలు రిలీజ్

మరో వారం వచ్చేసింది. ఈసారి థియేటర్లలో ధనుష్-నాగార్జున 'కుబేర', '8 వసంతాలు' అనే తెలుగు సినిమాలు రాబోతున్నాయి. ఆమిర్ ఖాన్ చాలా గ్యాప్ తీసుకుని నటించిన 'సితారే జమీన్ పర్' కూడా ఈ వీకెండ్‌లోనే బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. వీటితో పాటు పలు చిత్రాలు-వెబ్ సిరీసులు కూడా స్ట్రీమింగ్ కాబోతున్నాయి.ఓటీటీల్లో రిలీజయ్యే సినిమాల విషయానికొస్తే.. గ్రౌండ్ జీరో, డిటెక్టివ్ షెర్డిల్, ప్రిన్స్ అండ్ ఫ్యామిలీ లాంటి పరభాషా సినిమాలతో పాటు కేరళ క్రైమ్ ఫైల్స్ సిరీస్, ద గ్రేట్ ఇండియన్ కపిల్ షో కూడా ఈ వీకెండ్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. ప్రస్తుతానికైతే స్ట్రెయిట్ తెలుగు మూవీస్ ఏం లేవు.. వారాంతంలో సడన్ సర్‌ప్రైజ్ ఉండొచ్చు. ఇంతకీ ఏ ఓటీటీల్లో ఏ మూవీ రిలీజ్ కానుందంటే?

### డిటెక్టివ్ షెర్డిల్

ప్రముఖ నటుడు దిల్జీత్ దోసంజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిటెక్టివ్ షెర్డిల్' సినిమా జూన్ 20న జీ5లో స్ట్రీమింగ్‌కు రానుంది. థియేటర్లకు వెళ్లకుండానే నేరుగా ఓటీటీలో విడుదలవుతున్న ఈ మిస్టరీ థ్రిల్లర్ ఓ మర్డర్ కేసు చుట్టూ తిరుగుతుంది. రవిచబ్రియా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బొమన్ ఇరానీ, చంకీ పాండే, రత్న పాఠక్ షా వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించారు.

### గ్రౌండ్ జీరో

బీఎస్ఎఫ్ ఆఫీసర్ నరేంద్ర నాథ్ ధార్ దూబే నిజజీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కిన 'గ్రౌండ్ జీరో' చిత్రం జూన్ 20న అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెగ్యులర్ స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే రెంటల్ విధానంలో వచ్చిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో ఇమ్రాన్ హష్మి ప్రధాన పాత్ర పోషించారు. ఉగ్రవాదులపై జరిగే మిషన్ చుట్టూ కథ తిరుగుతుంది. తేజస్ ప్రభ విజయ్ దేవస్కర్ ఈ చిత్రానికి దర్శకుడు.

### కొల్లాజి

2023లో మలయాళంలో విడుదలై మంచి స్పందన పొందిన హీస్ట్ థ్రిల్లర్ కొల్లా ఇప్పుడు జూన్ 19న తెలుగు వెర్షన్‌గా ఈటీవీ విన్‌లో విడుదలవుతోంది. రజిషా విజయన్, ప్రియా ప్రకాష్ వారియర్, వినయ్ ఫోర్ట్ లీడ్ పాత్రలు పోషించిన ఈ సినిమాలో ఆకట్టుకుంటోంది.

### ఒక పథకం ప్రకారం

తెలుగు లీగల్ థ్రిల్లర్ ఒక పథకం ప్రకారం జూన్ 20న సన్ నెక్ట్స్‌లో స్ట్రీమింగ్‌కి రానుంది. శ్రీరామ్ శంకర్ హీరోగా నటించిన ఈ చిత్రానికి వినోద్ విజయన్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 7న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రంలో న్యాయ వ్యవస్థ నేపథ్యంలో ఆసక్తికర కథనం ప్రేక్షకులకు ఆకట్టుకుంటోంది




### అలప్పుజ జింఖానా

మలయాళ బ్లాక్‌బస్టర్ హిట్ అలప్పుజ జింఖానా ఇప్పుడు జూన్ 20న తెలుగు వెర్షన్‌గా ఆహాలో ప్రేక్షకుల ముందుకురానుంది. స్పోర్ట్స్ కామెడీ డ్రామా నేపథ్యంలో నెస్లెన్ గఫూర్ ప్రధాన పాత్ర పోషించగా, ఖాలీద్ రహ్మాన్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే సోనీలివ్‌లో అనేక భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది.

### జీ5

డిటెక్టివ్ షెర్డిల్ (హిందీ మూవీ) - జూన్ 20

ప్రిన్స్ అండ్ ఫ్యామిలీ (మలయాళ సినిమా) - జూన్ 20

### సన్ నెక్ట్స్

జిన్: ద పెట్ (తమిళ సినిమా) - జూన్ 20

### అమెజాన్ ప్రైమ్ ఓటీటీ

లెవెన్ (తెలుగు, తమిళ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సినిమా)- జూన్ 13

బ్లైండ్ స్పాట్ (తెలుగు మర్డర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రం)- జూన్ 13

ఫ్లైట్ రిస్క్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా)- జూన్ 13

### జియో హాట్‌స్టార్ ఓటీటీ

ఆ ఒక్కటి అడక్కు (తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమా)- ఈటీవీ విన్ ఓటీటీ- జూన్ 12

పడక్కలమ్ (తెలుగు డబ్బింగ్ మలయాళ సూపర్ నేచురల్ ఫాంటసీ కామెడీ చిత్రం)- జియో హాట్‌స్టార్ ఓటీటీ- జూన్ 10

అలప్పుళ జింఖానా (తెలుగు డబ్బింగ్ మలయాళ స్పోర్ట్స్ కామెడీ చిత్రం)- సోనీ లివ్ ఓటీటీ- జూన్ 12

రానా నాయుడు సీజన్ 2 (తెలుగు డబ్బింగ్ హిందీ యాక్షన్ క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్)- నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ- జూన్ 13

డెవిల్స్ డబుల్ నెక్ట్స్ నెక్ట్స్ లెవెల్ (డీడీ నెక్ట్స్ లెవెల్) (తెలుగు డబ్బింగ్ తమిళ హారర్ కామెడీ సినిమా)- జీ5 ఓటీటీ- జూన్ 13

డియర్ ఉమ (తెలుగు మెడికల్ రొమాంటిక్ డ్రామా మూవీ)- సన్ నెక్ట్స్ ఓటీటీ- జూన్ 13

ది ప్రాసిక్యూటర్ (తెలుగు డబ్బింగ్ చైనీస్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా)- లయన్స్ గేట్ ప్లే ఓటీటీ- జూన్ 13

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే చిత్రం యూనిట్, విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్లో కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ బ్లాక్‌ను పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో భారత సినిమా చరిత్రలో ఎన్నడూ లేనంత అద్భుతమైన యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుగుతోంది. ఇది ఇండియన్ యాక్షన్ సినిమాల ప్రమాణాలను పెంచేలా ఉన్న హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ట్రైన్ ఎపిసోడ్. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అద్భుతంగా సెట్స్ ని డిజైన్ చేశారు. ఈ ట్రైన్ స్టంట్ కోసం రూపొందించిన సెట్స్ కన్నులకు పండుగగా ఉండబోతున్నాయి. ఈ ఎపిసోడ్‌లో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగనుంది.
పుష్ప 2 వంటి చిత్రాల్లో తన వర్కింగ్ స్టయిల్ తో ఆకట్టుకున్న నబాకాంత్ మాస్టర్ ఈ యాక్షన్ సీక్వెన్స్ కు కొరియోగ్రఫీ వహిస్తున్నారు.








# బర్త్‌డే స్పెషల్

2009 నుంచి 2019 వరకు వరుస సినిమాలతో వన్ ఆఫ్ ది లీడింగ్ యాక్ట్రెస్‌గా ఇండస్ట్రీని ఏలింది. టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. జూన్19న 1985 ఈ ముద్దుగుమ్మ 40వ వసంతంలోకి అడుగుపెట్టింది. కాజల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె సినీ కెరీర్‌ని మరోసారి గుర్తుచేసుకుందాం.. పంచదార బొమ్మా బొమ్మా'.. అంటూ తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచేసింది నటి కాజల్ అగర్వాల్. 2009 నుంచి 2019 వరకు వరుస సినిమాలతో వన్ ఆఫ్ ది లీడింగ్ యాక్ట్రెస్‌గా ఇండస్ట్రీని ఏలింది. టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ఈ ముద్దుగుమ్మ 40వ వసంతంలోకి అడుగుపెట్టింది. కాజల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె సినీ కెరీర్‌ని మరోసారి గుర్తుచేసుకుందాం..

### ఇండస్ట్రీకి ఎంట్రీ

2007లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'లక్ష్మీ కళ్యాణం' సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమయ్యారు. ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినా, అదే సంవత్సరం కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన 'చందమామ' భారీ విజయాన్ని సాధించింది. దీంతో కాజల్ పేరు మారుమోగిపోయింది. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ్ లో కూడా ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు రావడం మొదలయ్యాయి.

### మలుపు తిప్పిన విజయం (2009–2012)

2009లో రాజమౌళి దర్శకత్వంలో రామ్ చరణ్‌తో కలిసి నటించిన 'మగధీర' కాజల్ కెరీర్‌కు ఒక పెద్ద బ్రేక్ ఇచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించి, బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇందులో ద్విపాత్రాభినయం చేసిన కాజల్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత కాజల్ వెనుతిరిగి చూడలేదు! ప్రభాస్‌తో 'డార్లింగ్', జూనియర్ ఎన్టీఆర్‌తో 'బృందావనం' (2010), ప్రభాస్‌తో మరోసారి 'మిస్టర్ పర్‌ఫెక్ట్' (2011), మహేష్ బాబుతో 'బిజినెస్‌మెన్' (2012) ఇలా వరుస విజయాలతో కాజల్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది.

ఈ సమయంలోనే హిందీలో కూడా తన లక్‌ని పరీక్షించుకుంది కాజల్. అజయ్ దేవగన్‌తో కలిసి తొలిసారి హిందీలో నటించిన 'సింగం' భారీ విజయాన్ని సాధించింది. అదే సమయంలో తమిళ్లో విజయ్ తలపతి జోడీగా వచ్చిన 'తుపాకి' కూడా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇవి కాజల్ మార్కెట్ మరింత పెంచాయి.



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర', పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శేఖర్ కమ్ముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర తీయడానికి మోటివేషన్ ఏమిటి?**

మోటివేషన్ అంటూ ఏం లేదు కానీ ఇది ఒక ఇంట్రెస్టింగ్ లైన్ అనిపించింది. ఒక సూపర్ రిచ్ ప్రపంచం, ఇంకొకటి అట్టడుగున ఉండే ప్రపంచం.. బిలినియర్ వర్సెస్ బెగ్గర్.. అది ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. నిజానికి ఇది కథగా చెప్పడం చాలా కష్టం. చాలా పెద్ద పాయింట్. అది మెల్లగా ఇవాల్వ్ అయిన ఒక ఎమోషనల్ థ్రిల్లర్ తయారయింది. అక్కడ నుంచి డెవలప్ చేయడం జరిగింది.

తనకి ఏమీ వద్దు అనుకునే ఒక బెగ్గర్.. తనకి ప్రపంచంలో అన్ని కావాలనుకునే ఒక బిలినియర్.. వారి మధ్య కాన్ఫ్లిక్ట్ ఉంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్. ఈమధ్యకాలంలో చాలా సినిమాలు కథలు వస్తున్నాయి కానీ ఇలాంటి ఒక కథ నేను చెప్పినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కథ డెఫినెట్ గా చెప్పబడాలి. ఈ కథ అవేర్నెస్ ని తీసుకొస్తుంది. మంచి థ్రిల్లింగ్ పాయింట్.
సినిమాని తెలుగు తమిళ్ రెండు భాషల్లో షూట్ చేశాం. కథపరంగా ఎలాంటి మార్పు ఉండదు కానీ లెంత్ లో ఒక నిమిషం తేడా వుంటుంది. లిప్ సింక్ పరంగా ప్రతిది విడివిడిగా తీశాం. టెక్నికల్ గా రెండు సినిమాలు తీసినట్లే. అందుకే కొంచెం టైం పట్టింది.

**ఈ కథకు నాగర్జున గారే కావాలి మీరు పట్టుపట్టారని తెలిసింది?**

కొన్ని షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ నాగార్జున గారు చేస్తే బాగుంటుంది. ఈ క్యారెక్టర్ కి ఆయన పర్ఫెక్ట్ యాప్ట్. ఆయనని స్క్రీన్ మీద చూసినప్పుడు ఒక వావ్ ఫ్యాక్టర్ ఉంటుంది. అయితే ఇందులో ఆయన్ని ఒక వేరే విధమైన యాక్టింగ్, మేనేజర్స్ తో క్యారెక్టర్ కి తగ్గట్టుగా చూపించడం జరిగింది.

నాగార్జున గారు మనం, ఊపిరి ఇలా చాలా చిత్రాల్లో డిఫరెంట్ వేరియేషన్ ఉన్న క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా ఆయన చాలా కొత్తగా కనిపిస్తారు. ఈ క్యారెక్టర్ లోకి ఆయన అద్భుతంగా ఇమిడిపోయారు. రష్మిక కూడా అందర్నీ సర్ప్రైజ్ చేస్తుంది. తనకి మంచి అవకాశం వస్తే నెక్స్ట్ లెవెల్ లో నటించే హీరోయిన్ తను.

**కుబేర పాత్ర కోసం ధనుష్ గారిని ఎంపిక చేయడానికి కారణం?**

ఈ క్యారెక్టర్ ని ఆయన తప్పితే ఎవరూ చేయలేరు.  సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ కూడా ఇదే మాట చెబుతారు. అంతా అద్భుతంగా పెర్ఫాం చేశారు. అవుట్ స్టాండింగ్ పర్ఫామెన్స్ అనేది చిన్న మాట. ఆ క్యారెక్టర్ లో ఇంకా ఎవరిని ఊహించలేరు. ఆయన సినిమా పూర్తి అయ్యేవరకూ ఆ క్యారెక్టర్ లోనే ఉంటారు. ఏదైనా సింగిల్ టేక్ లో చేసేస్తారు.

**కుబేర కూడా మీ మార్క్ లోనే ఉంటుందా?**

నిజానికి నా మీద ఒక మార్క్ పడింది కానీ నేను ఒక మార్కు కోసం ఎప్పుడూ సినిమాలు చేయలేదు. కథకు ఏం కావాలో అదే చేశాను. అయితే ఎక్కువగా బ్లాక్ బస్టర్ ఆయన సినిమాలు మ్యూజికల్ హిట్స్, లవ్ స్టోరీలు ఉంటాయి కాబట్టి అలా ఒక ముద్ర వచ్చింది. లీడర్ సినిమా చాలా హానెస్ట్ గా చెప్పిన కథ. అందులో లవ్ స్టోరీ పెట్టాలి మంచి పాటలు పెట్టాలని అనుకోలేదు. హ్యాపీ డేస్ లో కూడా అంతే. కాలేజ్ స్టోరీ అంటే కాల్ స్టోరీ లాగే ట్రీట్ చేయడం జరిగింది. అందుకే మీకు నచ్చింది. కుబేర కూడా అంతే. ఈ కథకు కావలసింది చేశాను. మార్క్ అనేది కథ ప్రకారం ఉంటుంది. అయితే ఇలాంటి కథని ఇలా చేశారా అనే వావ్ ఫ్యాక్టర్ కుబేర చూసినప్పుడు ఆడియన్స్ లో ఉంటుంది. అందుకే ముందుగానే ఈ కంటెంట్ ఏంటనేది ట్రైలర్ టీజర్ లో క్లియర్ గా చెప్పాము. రిచ్, పూర్ మధ్య జరిగే కథని ముందుగానే ఎస్టాబ్లిష్ చేశాం.
ఇది ఒక డిఫరెంట్ సినిమా. నేను ఏ సినిమా తీసిన హానెస్ట్ గానే చేస్తాను. అది ఈ సినిమాలో పదింతలు కనిపిస్తుంది.

**కుబేరకి పార్ట్ 2 ఉంటుందా?**

లేదండి. ఇక్కడితో అయిపోతుంది. నేను ఒక్కటి తీసినప్పటికే సరిపోతుంది(నవ్వుతూ)

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





**సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కింగ్ నాగార్జున విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

కుబేర లాంటి మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ చేయడానికి కారణం ?
మంచి కథలు రావాలంటే స్టార్స్ కలిసి పనిచేయాలి. ఇంతకుముందు కూడా నేను చాలా సినిమాలు చేశాను. నాన్న(ఏఎన్ఆర్) ఎన్టీఆర్‌గారు, కృష్ణగారు, శోభన్ బాబు గారు.. ఇలా అంతమంది కలిసి ఎన్నో సినిమాలు చేశారు. శేఖర్ కమ్ములతో వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. ఆనంద్ దగ్గర నుంచి ఆయన సినిమాలు గురించి మనందరికీ తెలుసు. ఆయన సినిమాలు నాకు బాగా ఇష్టం. ఆయన కథల్లో సోషల్ రెలివెంట్ పాయింట్ ఉంటుంది. మిగతావన్నీ కూడా కమర్షియల్ గానే ఉంటాయి. అద్భుతమైన పాటలు ఉంటాయి.

కుబేరలో ఉన్న యూనిక్ పాయింట్ ఏమిటి ?
కుబేరలో చాలా మంచి యూనిక్ పాయింట్ ఉంది. ఇప్పుడున్న సొసైటీకి ఆ పాయింట్ చాలా రిలెవెంట్. శేఖర్‌గారికి ఈ పాయింట్ మైండ్ లో ఎప్పటినుంచో ఉంది. ఈ సినిమాల్లో మంచోళ్ళు ఉన్నారు. చెడ్డోళ్ళు ఉన్నారు. అల్ట్రారిచ్, మిడిల్ క్లాస్, బిలో పావర్టీ లైన్.. ఇలా మూడు సొసైటీల మధ్య క్లాష్ ఈ సినిమాలో ఉంటుంది.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?
నాది మిడిల్ క్లాస్ క్యారెక్టర్. సిబిఐ ఆఫీసర్ క్యారెక్టర్‌లో కనిపిస్తాను. మంచి చేయాలా? చెడు చేయాలా? అనే సంఘర్షణ మధ్య ఆ క్యారెక్టర్ ఉంటుంది. నా క్యారెక్టర్‌లో చాలా షేడ్స్ వుంటాయి. శేఖర్ నా క్యారెక్టర్ ని చాలా అద్భుతంగా రాశారు. షటిల్ పెర్ఫార్మన్స్ కి మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్. ఇందులో చాలా అద్భుతమైన ఇన్సిడెంట్స్ ఉంటాయి. అవన్నీ కూడా రియల్ లైఫ్ కి రిలేటెడ్ గా ఉంటాయి. ధనుష్ తన పాత్రలో ఒదిగిపోయాడు. అద్భుతంగా చేశాడు.

శేఖర్ మీ ఇమేజ్ కి తగ్గట్టు స్క్రిప్ట్ లో ఏమైనా మార్పులు చేశారా ?
లేదండి. ఆయన ఏమనుకున్నారో అదే చేశారు. నేను కూడా ఎలాంటి మార్పులు అడగలేదు. మారిస్తే చెడిపోతుంది.

మీ ఫ్యామిలీలో దాదాపుగా అందరూ శేఖర్ కమ్ములతో చేశారు కదా.. ఆయన స్టైల్ గురించి ముందుగా ఎవరినైనా అడిగారా?
చైతన్యని అడిగాను. 'ఆయన వర్కింగ్ స్టైల్ చాలా బాగుంటుంది. మీరు సినిమా అంతా ఎంజాయ్ చేస్తారని' చెప్పాడు

ఇప్పుడు వరకు మీరు చేసిన క్యారెక్టర్ అన్నిటిలో కుబేరలో క్యారెక్టర్ డిఫరెంట్ గా ఉంటుందా ?
ఈ సినిమా కథ డిఫరెంట్. నా బాడీ లాంగ్వేజ్, మాట తీరు, రియాక్షన్... అవన్నీ కూడా కొత్తగా ఉంటాయి. శేఖర్ కమ్ముల స్టైల్ లో ఉంటాయి.
సినిమాని దాదాపుగా రియల్ లొకేషన్స్ లోనే షూట్ చేశాం. తిరుపతి, ముంబై, గోవా, బ్యాంకాక్ ఇలా అన్ని బిగ్ రియల్ లొకేషన్స్ లో వర్క్ చేసాం.
రష్మిక మందన క్యారెక్టర్ ఎలా ఉంటుంది?
తన క్యారెక్టర్ చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తను చాలా అద్భుతంగా చేసింది. సినిమా చూసి నువ్వే స్టార్ అని చెప్పాను. ఆ కథలో చాలా రిప్రెషన్ క్యారెక్టర్ అది.

కుబేర నిర్మాతల గురించి?
సునీల్ నారంగ్, పుష్కర రామ్మోహన్ గారు ఒక పెద్ద సినిమా చేయాలనుకున్నారు. తెలుగు, తమిళ్.. పాన్ ఇండియా స్థాయిలో ఈ ప్రాజెక్టుని చేయడం జరిగింది. చాలా పాషన్ తో సినిమా తీశారు. డైరెక్టర్ శేఖర్ కమ్ములకి కావాల్సినది ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఇచ్చారు. సినిమా చాలా అద్భుతమైన క్వాలిటీతో వచ్చింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. "రాజా సాబ్" టీజర్‌కు మాళవిక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న నేపథ్యంలో మాళవిక మోహనన్ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. "రాజా సాబ్" టీజర్‌కు వస్తున్న రెస్పాన్స్‌తో హ్యాపీగా ఫీలవుతున్నట్లు ఆమె తెలిపింది. ప్రభాస్‌ను ఫస్ట్ టైమ్ సెట్స్‌లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్‌గా తాను ఫీలైనట్లు మాళవిక తెలిపింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని ఆమె పేర్కొంది.








సూర్య దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 20 2025




పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

'మను' సినిమా తర్వాత ఆరేళ్లు గ్యాప్ వచ్చింది కదా... ఇంత టైం పట్టడానికి కారణం?

కొన్ని కథలపై వర్క్ చేశాను. అయితే '8 వసంతాలు' మెయిన్ ప్రాయారిటీ. స్త్రీ కోణంలోకి వెళ్లి ఆ సున్నితత్వాన్ని పట్టుకోవడానికి, కథ రాయడం కంటే స్త్రీ దృక్కోణాన్ని డెవలప్ చేసుకోవడానికి ఎక్కువ టైం పట్టింది.

ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్ తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది.

ఇంత బరువైన పాత్ర కోసం అనంతిక సునీల్‌కుమార్‌ను ఎంపిక చేయడానికి కారణం?

నేను రాసుకున్న పాత్రకు అనంతిక పర్ఫెక్ట్ యాప్ట్. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తను ఈ పాత్రను ఎలా చేస్తుందో అనే డౌట్ ఎప్పుడూ లేదు. తను చక్కగా తెలుగు మాట్లాడుతుంది. శుద్ధి అయోధ్య పాత్రకు పూర్తి న్యాయం చేసింది.

టీజర్, ట్రైలర్‌లో వాడిన భాష, కవిత్వం ఇప్పటి జెన్‌జీ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందా?

మేము గ్రాంధికం వాడలేదు. 'ప్రేమంటే మనం చేరాల్సిన గమ్యం కాదు, చేయాల్సిన ప్రయాణం' అని ఓ డైలాగ్ ఉంది. ఇందులో గమ్యం, ప్రయాణం పేర్లతో సినిమాలు వచ్చాయి. మేము కొత్తగా తీసుకొచ్చినవి ఏమీ లేవు. సినిమాలో రెండు పాత్రలు కూడా రచయితలే. ఆ పాత్రలు సహజసిద్ధంగా అలానే మాట్లాడుతాయి. భాషను బ్రతికించే శక్తి సినిమాకే ఉంది. సినిమాకి ఒక పవర్ ఉంది. ఎవరో ఒకరు ఆ భాష చూసి ఇష్టాన్ని పెంచుకోవచ్చు. నేను ఒక ప్రయత్నం చేశాను. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎంతోమంది అభినందిస్తూ మెసేజులు చేస్తున్నారు.

'8 వసంతాలు' ట్రైలర్ చూసిన తర్వాత రెండు ప్రేమకథలు కనిపించాయి... ఇవి కాకుండా ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ చెప్పబోతున్నారు?

ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన డిగ్నిటీ కోల్పోకుండా ఉండే అమ్మాయి ప్రయాణం ఇది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన నిలదొక్కుకుంటుంది. ప్రేమ రెండు దశల్లో జరుగుతుంది. 19 ఏళ్లలో జరిగే ప్రేమ, 27 ఏళ్ల వయసులో జరిగే ప్రేమలో తను మానసికంగా ఉన్న తేడాను చాలా సున్నితంగా ఎక్స్‌ప్లోర్ చేయాలని అనుకున్నాను.



ఎవ్వరూ ఊహించని ఓ క్రేజీ కాంబినేషన్‌ను నెట్ ఫ్లిక్స్ తీసుకు రాబోతోంది. ఒక మైండ్-బెండింగ్ క్రాస్‌ఓవర్‌ను నెట్ ఫ్లిక్స్ తాజాగా విడుదల చేసింది. ఎలాంటి సమస్యనైనా ఫిక్స్ చేసే ఓజీ ఫిక్స్ రానా నాయుడు, కట్టప్పని కలవబోతోన్నారు. తీవ్రమైన ముఖాముఖి చర్చలు, కొన్ని ఆవేశపూరిత పరిహాసాలు చూడబోతోన్నాం. గతం వర్తమానాన్ని కలవబోతోంది.

# రానా నాయుడు, కట్టప్ప కలిస్తే? ఇక సోషల్ మీడియా బద్దలే

రానా నాయుడు సీజన్ 2కి ముందు ఈ ప్రత్యేక వీడియోని నెట్ ఫ్లిక్స్‌లో చూడండి. ఎందుకంటే రానా ఒక్కసారి దారి తప్పినా, హద్దుల్ని దాటినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.



సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



# విజయ్ సేతుపతి, పూరి కాంబోలో సంయుక్త

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హై-ఆక్టేన్ కథలకు పాపులరైన పూరి, తన సిగ్నేచర్ మాస్, కమర్షియల్ స్టైల్ ని విజయ్ సేతుపతి మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో బ్లెండ్ చేసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతున్నారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మిస్తారు. అన్ని ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీలు పూర్తయ్యాయిఈ సినిమాలోని కీలక నటీనటులను నిర్మాతలు ఒకరి తర్వాత ఒకరిని అనౌన్స్ చేస్తున్నారు. టబు, దునియా విజయ్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు, టాలీవుడ్ లక్కీ చార్మ్‌గా సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.

ఇది రెగ్యులర్ హీరోయిన్ పాత్ర కాదు. సంయుక్త పాత్ర కథనంలో కీలకంగా ఉంటుంది. ఎమోషనల్ డెప్త్, పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే పాత్రలో కనిపించబోతున్నారు. కథ, ఆమె పాత్రతో సంయుక్త చాలా థ్రిల్ అయ్యింది. షూటింగ్ స్టార్ట్ చేయడానికి ఆసక్తిగా వుంది. ఫస్ట్ షెడ్యూల్ కోసం లొకేషన్లను ఖరారు చేయడానికి టీం ఇటీవల హైదరాబాద్, చెన్నైలలో రెక్కీని పూర్తి చేసింది. జూన్ చివరి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 20 2025




హీరోయిన్ మీనాక్షి చౌదరి ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం చిత్రంతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకుంది మీనాక్షి. ఓవైపు సీనియర్ హీరోలతో చేస్తూనే యంగ్ హీరోల పక్కన కూడా ఈజీగా సెట్ అయిపోతుంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు ఈ మధ్య నిత్యం సోషల్ మీడియాలో ఉంటూ తన అందచందాలతో కుర్రకారును ఆగం చేస్తుంది. బంగారు రంగు డ్రెస్‌లో బంగరంలో మెరిసిపోతుంది. తాజాగా ఈ బ్యూటీ గోల్డ్ కలర్ డ్రెస్‌లో తన గ్లామర్‌తో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు అందిరినీ తెగ ఆకట్టుకుంటున్నాయి. అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ వరసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ వరస సినిమాలతో దూసుకెళ్తుంది. అంతే కాకుండా కుర్రకారు ఫేవరెట్ హీరోయిన్‌గా మంచి ఫేమ్ తెచ్చుకుంది. నటి మీనాక్షి అప్ స్టార్స్ అనే హిందీ సినిమాతో నటిగా సిల్వర్ స్క్రీన్‌కు పరిచయమైంది.హిందీ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో ఈ బ్యూటీ తన నటనతో, గ్లామర్‌తో మంచి మార్కులు కొట్టేసింది. దీంతో వరసగా ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి.



మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన "మిస్టీరియస్" (MissTerious) తెలుగు సస్పెన్స్ థ్రిల్లర్, రోహిత్ సహాని (బిగ్ బాస్ ఫేమ్),అబిద్ భూషణ్ (నాగభూషణం మనవడు), రియా కపూర్ మరియు మేఘనా రాజ్‌పుత్ ప్రధాన పాత్రల్లో త్వరలో విడుదలకు సిద్ధమవుతుంది.

ఆష్లీ క్రియేషన్స్ (Ashley Creations) బ్యానర్ పై  ఉషా మరియు శివాని నిర్మించిన ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి మరియు ఫైనల్ మిక్సింగ్ జరుగుతుంది, ఆడియో లాంచ్ త్వరలో షెడ్యూల్ చేయబడుతుంది.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సౌత్ ఇండియా లెవెల్లో చేస్తున్నఈ సినిమా సౌత్ లో ఉన్న  అన్ని భాషలలో చేస్తున్న సినిమా చాల బాగుంది పోస్టర్ సినిమా కూడా బాగుంటుంది అని ఆశిస్తున్నాను . "మిస్టీరియస్" టీంకి శుభాకాంక్షలు తెలియజేశారు.

దర్శకుడు మహి కోమటి రెడ్డి మాట్లాడుతూ మిస్టీరియస్ చిత్రం ప్రతి పాత్ర అనుమానాస్పదంగా ఉండేలా సస్పెన్స్ మిస్టరీతో ప్రేక్షకులను కట్టిపడేసేలా నిర్మించాము. చిత్రకథ మరియు స్క్రీన్ ప్లే సునిశితంగా రూపొందించిన ఈ చిత్రం క్రమక్రమంగా క్లూలను బహిర్గతం చేస్తూ ప్రేక్షకులను చివరి వరకు ఉత్సాహంగా ఉంచుతుంది. ఈ చిత్రం షాకింగ్ ట్విస్ట్ లు కథను కొత్త ఎత్తులకు తీసుకెల్లి వీక్షకులను రంజింప చేస్తుంది, యాక్షన్స్, థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి అని వివరించారు.  కోమటిరెడ్డి వెంకటరెడ్డికి థాంక్స్ మా టైటిల్ పోస్టర్ లాంచ్ చేయటం.
చిత్రాన్ని ఉన్నత విలువలతో రూపొందించడానికి అన్ని విధాలుగా సహకారం అందించిన నిర్మాతను ఆయన అభినందించారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 20 2025




హాట్ బ్యూటీ అమైరా దస్తూర్ చేసినవి కొన్ని సినిమాలైనా, ఆమెకు తన అందాల ఆరబోతకు ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చేసే బోల్డ్ షోకు ఆమె ఫ్యాన్స్ ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. ఇక తాజాగా శారీ కట్టి హాట్ హాట్ పోజులిచ్చిన అమైరా, కుర్రకారు మనసుల్ని తన అందాల వలలో పడేస్తోంది.



విజయ్ మిల్టన్ దర్శకత్వంలో కీలక పాత్రలో అమ్ము అభిరామి

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు మరియు సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంలో ఇప్పటికే పలువురు తారలు ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రేమిస్తే భరత్, సునీల్, పాలడబ్బా తదితరులు ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో ప్రముఖ తమిళ నటి అమ్ము అభిరామ్ చేరారు. తమిళ చిత్రలు రాట్సానన్, అసురన్ చిత్రంలో ఈ ఈమె తన అభినయంతో మంచి పేరు తెచ్చుకున్నారు. గోలీసోడా ఫ్రాంఛైజీగా ప్రముఖ దర్శకుడు, కెమెరామెన్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తన దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నాడు. గతంలో విజయ్ మిల్టన్ దర్శకత్వంలో వచ్చిన గోలీసోడా వెబ్ సీరిస్‌లో కూడా అమ్ము అభిరామి మంచి పాత్రను చేశారు. ఇది ఈ ఇద్దరి కలయికలో రెండో చిత్రం.

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర', పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి ఎస్విసిఎల్ఎల్పి పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్-ఎస్ రాజమౌళి చీఫ్ గెస్ట్గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో రాజమౌళి 'కుబేర' ట్రైలర్ని

# 'కుబేర' కంప్లీట్గా శేఖర్ కమ్ముల ఫిల్మ్ మేమంతా కంఫర్ట్ జోన్ -కింగ్ నాగర్జున

లాంచ్ చేశారు. కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. ఈ వేడుకకు వచ్చిన అభిమానులందరికీ థాంక్యూ. ధనుష్ టప్ కలసి వర్క్ చేయడం ఒక హానర్గా భావిస్తున్నాను. తను ఒక క్యారెక్టర్ లో పెర్ఫార్మ్ చేసే విధానం అవుట్ స్టాండింగ్. తనకి మరిన్ని విజయాలు రావాలి.తనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కుబేర గురించి మాట్లాడాలంటే నాకు శేఖర్ కమ్ముల గుర్తుకొస్తారు. ఇది కేవలం శేఖర్ కమ్ముల ఫిలిం. మేమందరం ఇందులో పాత్రలు మాత్రమే. ఆయన కంఫర్ట్ జానే నుంచి బయటికి వచ్చి తీసిన సినిమా. మమ్మల్ని కూడా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చాడు. మాయాబజార్ చూసినప్పుడు అది కె.వి రెడ్డి ఫిల్మ్ అంటాం. లాగే కుబేర కూడా శేఖర్ కమ్ముల ఫిలిం. శేఖర్ కమ్ముల కోసమే ఈ సినిమా చేయడం జరిగింది. ఈ సినిమా హిట్ అవుతుందని శేఖర్ కాన్ఫిడెంట్ గా చెప్తుంటే చాలా ధైర్యంగా అనిపిస్తుంది. శేఖర్ పై పూర్తి నమ్మకం. ఉంది దేవిశ్రీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. పాటలు వింటుంటే పూనకం వస్తుంది. మీరు ఉన్నంతవరకు ఏఎన్ఆర్ లీవ్స్ ఆన్. ఐ లవ్ యూ టు ఆల్' అన్నారు.



# "రాజా సాబ్" అన్ని బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తుంది – టీజీ విశ్వప్రసాద్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. "రాజా సాబ్" సినిమా డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది.

హైదరాబాద్‌లో ఈ చిత్ర టీజర్ లాంఛ్ ఈవెంట్ ను అభిమానులు, మూవీ లవర్స్ కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ – "రాజా సాబ్" సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. "రాజా సాబ్" మా సంస్థ నుంచి వస్తున్న బిగ్గెస్ట్ ఫిల్మ్. ఈ సినిమా కోసం మరే సినిమాకు నిర్మించని బిగ్గెస్ట్ ఇండోర్ సెట్ వేశాం. వీఎఫ్ఎక్స్, మేకింగ్ గ్రాండియర్ లో థర్డ్ బిగ్గెస్ట్ మూవీ అని చెప్పగలను. "రాజా సాబ్" మొదలుపెట్టినప్పటి నుంచి భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. మీ అంచనాలు అన్నీ అందుకుంటూ మా సినిమా అన్ని బాక్సాఫీస్ రికార్డ్స్ బ్రేక్ చేస్తుంది. ప్రభాస్ వరల్డ్ సినిమాకు బిగ్గెస్ట్ ఐకాన్. ఆయనతో కలిసి మూవీ చేయడం ఎంతో హ్యాపీగా ఉంది. ప్రభాస్‌తో ఈ మూవీ గురించి డిస్కస్ చేసినప్పుడు కొన్ని నిమిషాల్లోనే ఓకే చేశారు. మారుతి గారు బెస్ట్ డైరెక్టర్. "రాజా సాబ్" సినిమా బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తూనే ఉంటుంది. 2024లో మా సంస్థ నుంచి వచ్చిన కొన్ని చిత్రాలు నిరాశపరిచాయి.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం జూన్ 20 2025












నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



## రితిక సింఘ్

